# Questions asked in  June 7th 2017

1) రామాయణం, భారతం, భాగవతం  చదవాలనుకుంటే బయట చాల మంది రచయితలవి దొరుకుతున్నాయి, వాటిల్లో మంచిది ఏది ?

2) భోజనం వడ్డించి చాటింపు వెయ్యకూడదు అని గరుడ పురాణం లో చెప్పారు. మరి పదిమంది కలిసినప్పుడు ఆలా చాటింపుగా కాకుండా ఎలా పిలవచ్చు భోజనాలకి?

3) హిరణ్య శ్రాద్ధం పెడితే పితృదేవతలు తృప్తి చెందుతారా?

4) మంత్రం సాధన చేసేవారికి తానూ ఒక స్థాయి కి వచ్చినట్టు ఎలా తెలుస్తుంది ? తనలో, బయిట ఎలాంటి మార్పులు కనిపిస్తాయి. అది ఎలా తెలుస్తుంది ?

5)  ఉపదేశం లేనిది కొన్ని  మంత్రాలు జపం చేయకూడదు కదా , అటువంటి వారు వ్రతాలూ ,పూజలు చేస్తారు మరి మంత్రోపదేశం ఉండి ఆ సాధన చేస్తున్న వారు,మంత్రమే శక్తివంతము అయినప్పుడు,  వ్రతములు ,పూజలు చెయ్యాలా?

6) సత్కర్మలు సదాచారం పాఠించేవారు చాలా మంది ఉండవచ్చు కానీ అందరికి గురువు అనుగ్రహం లభించదు, గురువు  అనుగ్రహానికి యోగ్యతా ఏమిటి ?

7) గరుడ పురాణం లోశ్లోకములు రోజు చదువుకుని, సదాచారం పాఠిస్తే పాపవినాశనం జరుగుతుంది ..అలాంటపుడు నరకానికి మళ్ళి వెళ్తారా?

8) దేవాలయం లో దర్శనం తరువాత కొద్దిసేపు కూర్చోమంటారు ఎందుకు?

9) స్వస్తిక్ రూపం అంటే ఏమిటి ? దాని తత్త్వము ఏమిటి?

10) గోదానం పద్ధతి గురించి  తెలుసుకోవాలని  ఉంది?

11) జపం  కి  ధ్యానానికి   సమన్వయము ఏమిటి ?

12) భార్యాభర్తల్లో, భార్యకు మాత్రమే క్షేత్రములను దర్శించాలని ఉన్న పరిస్థితుల్లో ఆమె భర్త అనుమతి తో ఆయనను వదిలి క్షేత్ర యాత్ర చేసి రావచ్చా ?

13) భార్యాభర్తల్లో, భార్య గురువుల దగ్గర మంత్రం ఉపదేశం తీసుకోవాలనుకున్నప్పుడు భర్త ద్వారా తీసుకోవడమే సరి అయన పద్ధతా ? ఇతర మార్గములు ఉన్నాయా ?

14) మైల రోజులలో గరుడ పురాణం తో పాటు మిగిలిన పురాణాలూ చదువుకోవచ్చా? అలాగే రామాయణాది గ్రంధములు చదివేవారు ఆ రోజులలో చదవడం ఆపివేయాలా లేదంటే చదువుకోవచ్చా ?

15) గుడిలో (క్షేత్రం కాదు) సేవ చేసే అలవాటు ఉన్నవారు (వండడం, గుడి శుభ్ర పరచడం మొదలగు సేవలు) యేటి సూతకం ఉన్నప్పుడు అటువంటి సేవలు చేయవచ్చా?

16) ఎవరి బాగు కోసం అయినా పూజ చేసేటప్పుడు సంకల్పం ఎలా చెప్పుకోవాలి ?

17) ఉపనిషత్తులు చదవాల్సిన పద్ధతి ఏమిటి ? ఉపనిషత్తులు చదివే ముందర ఏ ఏ ప్రకారణాలు చదవాలి ?